




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 24 జూన్ 2025


## చిరు ధాన్యాలు సంపూర్ణ ఆరోగ్య ప్రధాయిని

- మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు
- చిరు ధాన్యాల ప్రాధాన్యతను గుర్తించాలి
- తల్లిదండ్రులు పిల్లలకు మిల్లెట్స్ ప్రాధాన్యతను తెలియపరచాలి
- ఇందిరా మహిళా శక్తి ద్వారా ఎంతోమంది మహిళల స్వయం ఉపాధిలో భాగంగా యూనిట్స్ గ్రౌండింగ్
- మహిళా శక్తి క్యాంటీన్లు, క్యాటరింగ్, టెంట్ హౌస్, కుట్టు మిషన్లు, ఫిష్ అవుట్ లెట్ యూనిట్స్ ద్వారా స్వయం ఉపాధి





- కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిరి ధాన్యాల స్టాల్ కు విశేష స్పందన

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 5లో

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

### బృహత్ పట్టణ ప్రకృతి వనం పరిశీలించిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది


సోమవారం 23 జూన్ 2025

కబ్జాకోరల్లో బృహత్ పట్టణ ప్రకృతి వనం

- అక్రమంగా పార్కులో రోడ్డు నిర్మాణం - పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం



మిగతా 4లో

## జూదం పేకాట డ్రగ్స్ తో కుటుంబాలు చిన్న భిన్నం

- చిట్టోజి పల్లి గ్రామ శివారులో బొమ్మ బొరుసు ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ దాడులు

: మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



మిగతా 5లో

## ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజుల అరికట్టాలి

- మెదక్ డీఈవో కు వినతి పత్రం అందజేసిన బీజేవైఎం సతీష్



మిగతా 8లో

## మార్కెట్లో జోరుగా నకిలీ మీసేవ సర్టిఫికెట్లు – ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బొల్లారం వాసులు




మిగతా 8లో

## పేదవాడికి ఆసరాగా కాంగ్రెస్ పార్టీ - సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ : మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మంజూరైన టేక్మాల్ మండలానికి చెందిన 15 లక్షల విలువైన 41 సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి ఆదేశానుసారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆర్థిక సహాయాన్ని త్వరత్వరగా మంజూరు చేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, మండల కాంగ్రెస్ నాయకులు సాగర్, షేక్ మజహర్, ఆకులపల్లి పాపయ్య, సంగమేష్, రాజేష్ గౌడ్, మహేష్ రెడ్డి, సంగమేశ్వర్ గౌడ్, లక్ష్మణ్, పులి సత్యం కిష్టయ్య, రవీందర్ రెడ్డి, కందిపల్లి మానయ్య, అడివయ్య ఆనందం, శివ గౌడ్, సోలాపురం రాజు, సాయిశేషుగౌడ్, రవి, హరి ప్రసాద్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయనిధి

### నిరుపేదలకు ఓక వరం లాంటిది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు పలువురు లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం నాడు అందజేసిన సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిది నిరుపేదలకు ఓక వరం లాంటిదని తెలిపారు ఈ సదవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈయొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్,రాయికోడ్ శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ చైర్మన్ సతీష్ కులకర్ణి,సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూస పటేల్,మాజీ ఇందూర్ సొసైటీ చైర్మన్ బాలయ్య, శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ మెంబర్ కృష్ణవేణి - వీరేశం,రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్,సంగపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు రవి పటేల్,రాజు కురుమ, మొహమ్మద్ రఫిక్ మియా,శివకుమార్, పాండు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మోహన్, జఫు సద్దాం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారం చేసిన వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో వీరశైవ లింగాయత్ సమాజం మండల క్రమశిక్షణ కమిటీ సభ్యులు మల్లికార్జున్ పాటిల్, సుధీర్ పాటిల్, సిద్దన్న పటేల్, బస్వరాజ్ పటేల్, సుభాష్ పాటిల్, కేదరినాథ్ పటేల్ సమక్షంలో ఎన్నుకున్న మండల వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గం ప్రమాణస్వీకారం. ఆదివారం నాడు వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగింది, మండల వీరశైవ లింగాయత్ సమాజం గౌరవ అధ్యక్షుడిగా రాయికోడ్ గ్రామంకు చెందిన గండ్ల శివకుమార్, అధ్యక్షుడిగా పి.సంగమేశ్వర్ పాటిల్ (మహ్మదాపూర్), ఉపాధ్యక్షుడిగా రొడ్డ శ్రీనివాస్ (చెర్ల రాయిపల్లి),ప్రధాన కార్యదర్శి గా ఎం.సంగమేశ్వర్(పంపాడ్), కార్యదర్శిగా ఎం.సంగయ్య స్వామి(ధర్మపూర్),కోశాధికారిగా బస్ లింగప్పా(పిప్పడ్ పల్లి), మండల యూత్ అధ్యక్షుడిగా మొట్ల కుంట సంగమేశ్వర్(రాయికోడ్), ప్రధాన కార్యదర్శిగా షెట్కార్ రాజు(నల్లంపల్లి), మండల ధార్మిక ప్రచార కమిటీ అధ్యక్షుడిగా బిరాద్దార్ హన్మంత్ రావు పటేల్(ధర్మపూర్),కార్యదర్శిగా హరి నేత్రయ్యస్వామి(సిరూర్),ఉప కార్యదర్శిగా ఏ.బస్వరాజ్(ఇటికేపల్లి) తదితరులు ప్రమాణస్వీకారం చేశారు.
ఈయొక్క కార్యక్రమంలో వివిధ గ్రామాల వీరశైవ లింగాయత్ సమాజం పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుకు దూరంగా ఉండాలి: సీఐ రమేశ

సంగారెడ్డి:మేజర్ న్యూస్ : మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును మింగేస్తోందని సంగారెడ్డి పట్టణ సీఐ రమేశ్ హెచ్చరించారు. స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులతో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు మత్తు పదార్థాల వలయంలోకి జారిపోవద్దని, అవగాహనతో ముందడుగు వేయాలని సూచించారు. "మీరు రేపటి సమాజానికి నేతృత్వం వహించాల్సిన వారు. ఆరోగ్యంగా, నిర్మలంగా ఉండే సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత మీ మీద ఉంది," అని సీఐ రమేశ్ పేర్కొన్నారు. మత్తు మాయలో పడకుండా, జీవితాన్ని దారితప్పకుండా చూసుకోవాలన్న సూచనలు చేశారు. విద్యార్థులు చట్టపరంగా, సామాజికంగా జాగ్రత్తగా ఉండాలని, అందరికీ శాంతియుత వాతావరణం అవసరమని



అన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, పోలీసులు కలిసి విద్యార్థులకు మత్తుపదార్థాల ప్రమాదాలపై పాంప్లెట్లు పంపిణీ చేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఏఎస్సై తుక్కయ్య కథనం మేరకు వివరాలు...గ్రామానికి చెందిన చింతకుంట గంగయ్య(46) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఇటీవల కొంతకాలంగా ప్రతి నిత్యం మద్యం సేవిస్తున్నాడు.ఈనెల 15న సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు.రోజు మద్యం సేవిస్తే ఎలా అని భార్య అనడంతో మనస్తాపం చెందిన అతను అదే రోజు మద్యంలో పురుగు మందు కలిపి సేవించాడు.ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు.ఇంట్లో వారు అడిగిన ఏమీ చెప్పలేదు.ఈనెల 19న చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.కూతురు భవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కిష్టాపూర్ గ్రామంలో ఇసుక డంపు మాయం !

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఎస్సై



శివానందం ఆర్ ఐ ప్రేమ్ కుమార్ ఇసుక డంపును గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఇసుక డంపును సీజ్ చేశారు, సోమవారం ఇసుక డంపును బహిరంగ వేలంపాట ఉండగా సోమవారం అక్కడికి వెళ్ళగా ఇసుక డంపు మాయమైంది, ఇసుక డంపును దొంగలించిన వ్యక్తులపైన పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆర్ ఐ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు, ఆయన మాట్లాడుతూ ఇసుక డంపును దొంగలించిన వ్యక్తుల పైన కఠినంగా శిక్షించాలని తూప్రాన్ పోలీస్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆర్ ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు,

## నూతనంగా ఎన్నికైన దేవులపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షున్ని సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావు



కౌడిపల్లి మేజర్ న్యూస్: దేవులపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు యండి యదుల్ ఉపధ్యక్షులు యం సంజీవులు సోమవారం నాడు నర్సాపూర్ ఎంఎల్ ఏ క్యాంపు ఆఫీస్ లో సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి వర్యులు హరీష్, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సారా రామగౌడ్ సమక్షంలో సన్మానిచడం జరిగింది.

## మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



కౌడిపల్లి మేజర్ న్యూస్: మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్ ను కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్ రావు మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాషా మండల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ దొంతుల రాజు జిల్లా ఎస్టి సెల్ నాయకులు కొర్ర శ్రీను నాయక్ లు సోమవారం నాడు మర్యాదూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు : బొల్లారం మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో వందరోజుల ప్రణాళిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సోమవారం 22వ రోజు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై జనాలకు కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ అవగాహన కల్పించారు. పలు వార్డులలో ప్లాస్టిక్ కవర్లను వాడటం వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేశారు. ఇకపై మున్సిపల్ నుంచి ఇచ్చే ప్లాస్టిక్ రహిత కవర్లను వాడాలని స్థానికులకు అవగాహన కల్పించారు తడి చెత్త పొడి చెత్త గురించి అవగాహన చేశారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ వో నర్సింలు, ఏఈ కిష్టయ్య, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్తులు, స్థానికులు, పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును మాజీ జడ్పీటీసీ



మునిపల్లి మేజర్ న్యూస్: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరినందున సోమవారం నాడు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మునిపల్లి మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రజల మనిషి హరీష్ రావు కు ఎల్లప్పుడు భగవంతుని ఆశీస్తులు ఉంటాయని ఆకాంక్షించారు. వారి వెంట చిన్నచెల్మెడ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గుమోహన్, నాయకులు బుర్ర సురేష్ తదితరులు ఉన్నారు.

# భర్త మృతితో భార్య ఆత్మహత్య



జిన్నారం మేజర్ న్యూస్:భర్త మృతిని తట్టుకోలేక ఓ భార్య మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన బొల్లారం మున్సిపల్ లో చోటుచేసుకుంది.సిఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో నివసించే గొల్ల గణేష్ (55) 21వ తేదీ రాత్రి కంటి సమస్యతో విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తెలిసిందే. కాగా భర్త మృతిని తట్టుకోలేని భార్య అమరావతి (50) సోమవారం తెల్లవారుజామున 4:45 నిమిషాలకు ఇంట్లో డోర్ లాక్ చేసి కొని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బంధువులు డోర్ బద్దలు కొట్టి మమత ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెండు రోజుల వ్యవధిలోని భార్యాభర్తలు మృతి చెందడం విషాదాంతం.

# అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహణ

## – మెడ్వాన్ ఆధ్వర్యంలో గృహ కార్మికుల హక్కులపై అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 23న మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మాన్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ సహకారంతో స్థానిక మెడ్వాన్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "గృహ కార్మికులు ప్రతి ఇంటికి అసిమిత సేవలందిస్తున్నా వారికి గౌరవం, హక్కులు లభించకపోవడం బాధాకరం. వారి హక్కులపై అవగాహన కల్పించేందుకు, ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్లు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నాం. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన లేబర్లందరూ లేబర్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలి" అని తెలిపారు.

గృహ కార్మికులకై సుప్రీంకోర్టు సూచించిన సమగ్ర చట్టం తక్షణమే అమలులోకి







రావాలని డిమాండ్ చేస్తూ, ఎంపీలకు మెమోరాండం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గృహ కార్మికులకు కనీస వేతనం, వారానికి ఒకరోజు విశ్రాంతి, ఈఎస్ఐ, మెటర్నిటీ బెనిఫిట్స్ లాంటి అంశాలు చట్టంలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. అనంతరం మధుకర్ మాట్లాడుతూ, "ఇంటి పనులు చేసే మహిళలే ఇళ్లను నడిపే శక్తి. వీరికి గౌరవం కల్పించాల్సిన అవసరం ఉంది. ఒక్క రోజు పని మనిషి రాకపోతే ఇల్లు నడవదు. అలాంటి వారిని గుర్తించి హక్కులు కల్పించాల్సిన బాధ్యత సమాజానిదే" అన్నారు.

ఈ సందర్భంగా 150 మంది గృహ కార్మికులతో ర్యాలీ నిర్వహించడంతో పాటు వారికి బహుమతులూ అందజేశారు. కార్యక్రమంలో మెడ్వాన్ కోఆర్డినేటర్లు పి. స్వప్న, ముహజీబ్, ఆఫీస్ ఇన్‌చార్జ్ ఆమదయ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# కోరంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



మెదక్ సూర్య మేజర్ న్యూస్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ ఆదేశాల మేరకు టేక్మాల్ మండల పరిధిలోని కోరంపల్లి గ్రామంలో మెదక్ జిల్లా ఆర్టిఏ మెంబర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో పథకాలను చేపడుతూ వస్తుంది రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ హయాంలో రాష్ట్రం విద్య వైద్యం మరి ఎన్నో పేదల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు గత ప్రభుత్వం పేదవారికి ఇల్లు ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ఇదిగో చేస్తాం అదిగో చేస్తామని తప్పించుకుని మాటలు చెప్పారని ఆయన అన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేదవాడికి అందజేస్తుందని కిషన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్ విట్టల్ రాజు కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్ సాయిబాబా లింగం హనుమంతు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.

# కొత్త ప్రైవేట్ స్కూలు చుట్టూ మురికి నీరు

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో ఈ సంవత్సరమే ఓ ప్రైవేటు నూతన పాఠశాలను ప్రారంభించారు. రంగురంగుల బహుళ అంతస్తుల భవనం అట్టహాసంగా ప్రారంభం అన్ని అనుమతులు ఉన్నాయంటు పాంప్లెట్లు పంచి విస్తృత ప్రచారం నిర్వహించుకుని అడ్మిషన్లు పూర్తిచేసుకుని అకాడమిక్ ఇయర్ ప్రారంభించారు. పాఠశాల భవనం చుట్టూ డ్రైనేజీ లేకపోవడంతో స్కూలు వెనకాలే డ్రైనేజీ పైపులు వేసి ఖాళీ స్థలంలోకి మురికి నీటిని పంపించడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు స్కూల్ వెనకాల నిలిచిపోయి దుర్గంధపు వాసన వస్తున్న స్కూలు యజమాన్యం పట్టించుకోవడం లేదు. పాఠశాల భవనానికి గ్రామపంచాయతీ అనుమతులు ఏ మేరకు ఉన్నాయో తెలియదు. మండల విద్యాధికారి ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేసిన ఇలాంటి సమస్యలపై ఆరా



తీయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పాఠశాలలో చిన్న పిల్లలు క్లాస్ రూమ్ లో ఉన్నప్పుడు కిటికీలోంచి దుర్గంధపు వాసన వస్తున్న స్కూలు యాజమాన్యం పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నరు. సంబంధిత అధికారులు స్కూలు యజమాన్యం వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# సీనియర్ న్యాయవాదులకు

## పదవులు రావడం పట్ల సన్మానం



అందోల్ మేజర్ న్యూస్: జోగిపేట బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు సంగమేశ్వర్ కు టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ గా, సీనియర్ న్యాయవాదులు ఎం. జగన్ మోహన్ రెడ్డి కి జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవులు రావడం పట్ల సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక బార్ కార్యాలయంలో వారిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులకు ఉన్నత పదవులు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ జి పి షంషీర్ బేగ్, జోగిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఎస్. నారాయణరెడ్డి, ఎస్. కృష్ణారెడ్డి, పిజె. విట్టల్ రెడ్డి, అల్లే శ్రీకాంత్, కరీం, వెంకట్రాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ రెడ్డి, లింగమయ్య, ఈశ్వర్, నర్సింలు, ప్రభులు, మల్లేశం, వెంకటకృష్ణ, వెంకటేశం, నవీన్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురికి ఉపాధిని కల్పిస్తూ ఎదగాలి : మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఫెహు ఫిన్ టెక్ కార్యాలయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎంచుకున్న వ్యాపారంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. నలుగురికి ఉపాధిని కల్పిస్తూ, లాభాలను గడించాలన్నారు. రానున్న రోజుల్లో





మరింత అభివృద్ధిలోకి రావాలని నిర్వాహకులు రాజగోపాల్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి, ఆనంధ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహారాజు, మాజీ ఎంపీటీసీ రాజు, మున్సిపల్ నాయకులు దిననాథ్, తాహీర్, యువజన నాయకులు రామ్ గోపాల్, బషీర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇమ్రాన్, బంగారిగళ్ల ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బృహత్ పట్టణ ప్రకృతి వనం పరిశీలించిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన


సూర్య
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
కబ్జా కోరల్లో బృహత్ పట్టణ ప్రకృతి వనం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ సర్వే సంఖ్య 81, 84 లో గల బృహత్ పట్టణ ప్రకృతి వనం ఈ నెల 23 తేదీన కబ్జా కోరల్లో బృహత్ పట్టణ ప్రకృతి వనం శీర్షిక నేటి దినపత్రిక సూర్య లో ప్రస్తుతమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పార్క్ లో కబ్జాకు గురై అక్రమంగా రోడ్డు నిర్మించిన ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రజా అవసరాల నిమిత్తం లక్షల రూపాయలు కేటాయించి పార్కుల నిర్వహణ చేపట్టారు. కాగా పార్కులోని స్థలాన్ని కబ్జా చేస్తూ రోడ్డును నిర్మించారు. కబ్జా కు గురైన పార్క్ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరగా రంగంలోకి దిగిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది విచారణ ప్రారంభించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయాలని చూస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా పార్క్ స్థలం కబ్జాకు గురవుతుందని స్థానికులు వాపోతున్న టౌన్ ప్లానింగ్ అధికారి పవన్



కుమార్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది దినేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లిలో శాశ్వత ప్రాతిపదికన ఆటో స్టాండ్

## ● ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం : పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : మియాపూర్ నుండి పటాన్చెరు వరకు గల ఆటో కార్మికుల కోసం లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద శాశ్వత ప్రాతిపదికన ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ మూలంగా స్థానికంగా ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆటో డ్రైవర్లు ఇటీవల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి తెలిపారు. ఉచిత బస్సు మూలంగా గిరాకీలు తగ్గడంతో పాటు ఆటో స్టాండ్ లేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు.

ఈ మేరకు సోమవారం సాయంత్రం పోలీసులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆటో యూనియన్ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆటో స్టాండ్ స్థలం కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ బిహెచ్ఇఎల్ చౌరస్తాను పరిశీలించారు.

ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా ఫ్లై ఓవర్ కింద మూడు పిల్లర్ల మధ్యన ఆటో స్టాండ్ కోసం స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ ఆదేశించారు. సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి వారం రోజుల్లోగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేస్తామని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. ట్రాఫిక్ ఆంక్షలు, ఉల్లంఘనల పేరుతో ఆటో డ్రైవర్లను ఇబ్బంది పెట్టకూడదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ఆటో డ్రైవర్లకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ హైవేస్ డి ఈ రామకృష్ణ, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ట్రాఫిక్ సిఐ విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రాపురం సిఐ జగన్నాథ్, నగేష్ యాదవ్, ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి, ఆటో డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అధికారులు జవాబీదారుగా పని చేయాలి

## - ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలి

## - 119 దరఖాస్తుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ , అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని , ప్రజావాణిలో మొత్తం 119 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ భూ సమస్యలకు సంబంధించి-50, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,- 20, పింఛన్లు -03, ఎంప్లాయిమెంట్ -05, ఇతర సమస్యలు -41 మొత్తం 119 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద విశ్రాంత ఉద్యోగుల ధర్నా





సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్: పెన్షనర్లకు నష్టం కలిగించే విధంగా పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ – "ఈ చట్టం వల్ల లక్షలాది పెన్షనర్లు నష్టపోతున్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రధానమంత్రికి లేఖలు రాసినప్పటికీ ఇప్పటివరకు సరైన స్పందన రాలేదు. ప్రభుత్వం సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద విద్యార్థుల ధర్నా



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బెస్ట్ అవైలబుల్ పథకంలో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యాసంస్థలు బకాయిలు ఉన్న కారణంగా తమ పిల్లలను పాఠశాలలకు హాజరుకావడానికి అనుమతించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనకు గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్, అంబేడ్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థుల ప్రతినిధులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ కార్యక్రమం

## - పాల్గొన్న సిడిసి చైర్మెన్ గడీల రాంరెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం అంకెనపల్లి గ్రామంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఒగ్గు శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, గ్రామ పెద్దలు దావీదు, రవీందర్, సంగమేశ్వర్, లబ్ధిదారుడు నిజాంపూర్ నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలు సంపూర్ణ ఆరోగ్య ప్రధాయని

✦ మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు ✦ చిరు ధాన్యాల ప్రాధాన్యతను గుర్తించాలి
✦ తల్లిదండ్రులు పిల్లలకు మిల్లెట్స్ పాధాన్యతను తెలియపరచాలి ✦ ఇందిరా మహిళా శక్తి ద్వారా ఎంతోమంది మహిళల స్వయం ఉపాధిలో భాగంగా యూనిట్స్ గ్రౌండింగ్ ✦ మహిళా శక్తి క్యాంటీన్లు, క్యాటరింగ్, టెంట్ హౌస్, కుట్టు మిషన్లు , ఫిష్ అవుట్ లెట్ యూనిట్స్ ద్వారా స్వయం ఉపాధి
✦ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిరి ధాన్యాల స్టాల్ కు విశేష స్పందన : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి :చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యప్ర్పాయమని మహిళ సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం శంకరంపేట మండలం ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటుచేసిన చిరు ధాన్యాల స్టాల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిరు ధాన్యాల ఆహారాన్ని ప్రజలు స్వీకరించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ప్రతి సోమవారం ఏర్పాటు చేస్తున్న చిరు ధాన్యాల స్టాల్ ను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....ఇందిరా మహిళా శక్తి శంకరంపేట మండలం మహిళ ద్వారా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చిరు ధాన్యాల స్టాల్ సందర్శించడం జరిగిందని, బ్రాండింగ్ (నిర్దిష్ట పేరు) కల్పించినట్లయితే మార్కెటింగ్ సౌకర్యం పెరుగుతుందని తెలిపారు. విల్లెట్స్ గ్రామీణ ప్రాంత ప్రజలు మాత్రమే వాడతారని ఒక అపోగా ఉండేదని కాలక్రమేన చిరు ధాన్యాల ప్రాధాన్యత, పట్టణ ప్రాంత వాసులు ఆదరణ పెరిగి వారు వాడి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులో మిల్లెట్ స్టాల్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మిల్లెట్ స్టాల్లో రాగులు, అరికెలు, ఊదలు, నువ్వుల లడ్డు, ఇప్పపువ్వు లడ్డు, అవిసె గింజలు లడ్డూలు అనేక ప్రకృతి సహజసిద్ధమైన తినుబండారాలు, మునగాకు, కరివేపాకు, పొడులు, ప్రదర్శన చేయడం జరిగిందని ప్రజలందరూ వీటిని తినటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అని అన్నారు. విప్ప పువ్వు లడ్డు తినడం వల్ల రక్తహీనత నుడి కాపాడుకోవడంతోపాటు భవిష్యత్తులో బీపీ షుగర్ లాంటి వ్యాధులు గురి కాకుండా ఉంటామని తెలిపారు. చిరు ధాన్యాలు పోషకాలను అందించడమే కాకుండా రోగ కారకాలను శరీరంలో నుంచి తొలగించి దేహాన్ని శుద్ధి చేస్తాయని చెప్పారు కలెక్టరేట్ కార్యాలయం ఏర్పాటుచేసిన మిల్లెట్ స్టాల్ కు విశేషమైన స్పందన లభిస్తోంది. అని వివరించారు. ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చిన ప్రజలే కాకుండా వివిధ శాఖల అధికారులు సిరి ధాన్యాల స్టాల్ సందర్శించి కొనుగోలు చేయడం ద్వారా మహిళలకు ఉపాధి మార్గాలు చేకూరుతున్నాయని తెలిపారు. కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యాల మేరకు మహిళా సాధికారత ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అన్నారు.

ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఇతర జిల్లా అధికారులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం కోసమే రైతు భరోసా

**- తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా రైతుల ఖాతాల్లో వేసి చరిత్ర సృష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**: కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల భాస్కర్ రెడ్డి**



కొండాపూర్ మేజర్ న్యూస్ : వ్యవసాయం అంటే దండగ కాదు పండగా అని రైతు కళ్ళల్లో ఆనందం చూడడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది వేల కోట్లకు పైచిలుకు రైతు ఖాతాల్లో వ్యవసాయ పెట్టుబడికి ఎకరానికి 6000 చొప్పున వేసిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి జోడెద్దుల బండిల తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ. సన్న వడ్లకు అదనంగా 500 బోనస్. అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువస్తుందని అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ

రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలో ఎన్కేపల్లి హస్నాబాద్ బోగ్గులం పల్లి కర్చల్ మామిడిపల్లి రాయి పల్లి గ్రామాలలో సోమవారం నాడు రాష్ట్ర



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి టెంకాయ కొట్టి ఇల్లు నిర్మాణానికి ముగ్గు వేయడం జరిగిందది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేగవంతంగా తమ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని వారు సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు , యూత్ మాజీ అధ్యక్షులు ప్రభాకర్, మండల సర్పంచు ల ఫోరం మాజీ అద్యక్షుడు సతీష్ కుమార్, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మాజీ సర్పంచులు అమీద్ పాషా సంజీవులు, మాజీ ఎంపీటీసీ చాంద్ పాషా, నాయకులు శ్రీనివాస్ పటేల్, రవికుమార్ పటేల్, ఎత్తిపోతల పథకం చైర్మన్ యాదుల్ పటేల్,శివ కుమార్, రఫీక్ ,మరియు అదికారులు పలువురు నాయకులు గ్రామ పెద్దలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# జూదం పేకాట డ్రగ్స్ తో కుటుంబాలు చిన్న భిన్నం

✦ చిట్టోజి పల్లి గ్రామ శివారులో బొమ్మ బొరుసు ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ దాడులు : మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : జూదం, పేకాట, డ్రగ్స్ కుటుంబ వ్యవస్థలను చిన్నభిన్నం చేస్తున్న వాటి పై మెదక్ జిల్లా ఎస్పీ. శ్రీనివాస రావు ఐపిఎస్ ప్రత్యేక ద్రుష్టిని సరించారు. చిట్టొజిపల్లి గ్రామ శివారులో బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్న వారి పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..నిందితుల పట్టివేత.. మెదక్ జిల్లా ఎస్పీ..శ్రీనివాస రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు చేగుంట మండలలోని చిట్టొజిపల్లిలో బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఈ రోజు టాస్ఫోర్స్ పోలీసులు రైడ్ నిర్వహించారు. రైడ్ చేయగా బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్న 7 గురిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

ఆటలో పాల్గొన్న వారి పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 44,225/- రూపాయల నగదు స్వాధీనం చేసుకొని చేగుంట పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీ.డి. రాజా రెడ్డి గారు తెలిపారు.

ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ...

ముఖ్యంగా యువత ఇలాంటి ఆన్ లైన్ జూదం, క్రికెట్ బెట్టింగ్ లు ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దు, ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, కేసులు నమోదయ్యితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేశారు. పేకాట, ఆన్ లైన్ మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి సమాచారం తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము అని జిల్లా ఎస్పీ గారు తెలియచేశారు.

ఈ టాస్క్ లో పాల్గొన్న వారు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీ. డి.రాజా రెడ్డి గారు పిసిలు నాగరాజు, దత్తు, చిట్టిబాబు, ch.ప్రశాంత్, బి.ప్రశాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఒలింపిక్ జ్యోతి వెలిగిన వేళ.... ఉత్సాహభరితంగా సంగారెడ్డిలో ఒలింపిక్ రన్



సంగారెడ్డి టౌన్, మేజర్ న్యూస్: ఒలింపిక్స్ పట్ల అవగాహన పెంపొందించేందుకు నిర్వహించే ఒలింపిక్ రన్ కార్యక్రమం సంగారెడ్డిలో సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించబడింది. ప్రభుత్వ అతిథి గృహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ రన్ కొత్త బస్టాండ్ వరకూ సాగింది. ఉత్సాహంగా పరుగెత్తిన విద్యార్థులు, క్రీడాకారులతో నగరం క్రీడాత్మక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఖాసీం భేగ్, డీసీసీబీ వైస్‌చైర్మన్ మాణిక్యం కలసి క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం జ్యోతిని చేతబూనిన వారు రన్‌ను ప్రారంభించారు.

కార్యక్రమంలో పట్టణ సీఐ రమేశ్, ఎంఈఓ విద్యా సాగర్, ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్, హరి కిషన్, హన్మంత్ గౌడ్‌లు పాల్గొన్నారు. ప్రజల్లో క్రీడా స్ఫూర్తి పెంచడమే లక్ష్యంగా ఈ రన్ నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.



యువత పెద్ద ఎత్తున పాల్గొనడం ద్వారా ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంగారెడ్డి వీధులన్నీ క్రీడా సందేశాలతో మార్మోగాయి. “ఆరోగ్యంగా బతకాలి అంటే క్రీడలు అవసరం” అనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేశారు. ఒలింపిక్ స్ఫూర్తి ప్రజల హృదయాలలో నిలిచేలా చర్యలు తీసుకుంటామని జిల్లా క్రీడాశాఖ ప్రకటించింది.

# బీరప్ప స్వామి ఆలయ అభివృద్ధికి 51 వేల విరాళం

## - బిసి యువ జన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**: సిరిగిరి కృష్ణమూర్తి**

కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో బీరప్ప స్వామి ఆలయ నిర్మాణం కోసం కీర్తిశేషులు సిరిగిరి వీరయ్య జ్ఞాపకార్ధంగా ఆయన కుమారుడు సిరిగిరి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి 51 వేల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రికి దైవభక్తి భజనలు. దైవకార్యాలు. నిర్వహించడం ఎంతో ఇష్టమని. అప్ప గారి భక్తుడిగా ఉండేవారని ఆలయాల అభివృద్ధి కోసం పనిచేసేవారని గుర్తు చేసుకున్నారు. ఆలయ అభివృద్ధి కోసం సహాయం చేయడం తమ వంతు బాధ్యతగా సహకారం అందించామన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

## - మంజూరు పత్రాలు అందజేత : ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు





కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హరిదాస్ పూర్. మల్కాపూర్ గ్రామల లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు. మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్. గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలిసి భూమి పూజ చేసి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం నిరుపేదలైన పేదవారికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వీరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మల్కాపూర్ గ్రామంలో నిరుపేదలైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారికి మూడు విడతలుగా 5 లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇంటి నిర్మాణ మంజూరు పత్రాన్ని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు శాంతి ప్రియా రఘువీర్ గౌడ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్. హరిదాస్ పూర్ కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి. మాజీ సర్పంచ్ నర్సింలు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్. మోసిన్. ఫహీం. హజ్గర్. లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగాచెట్ల మొక్కలు నాటి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశానికి అసలైన జాతీయత భావనను పరిచయం చేసిన మహనీయుడు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా చెట్ల మొక్కలు నాటి ఘన నివాళులు అర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మహంకాళి నరేష్, ఉపాధ్యక్షులు సిద్దిరాంరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, బూత్ అధ్యక్షులు గజం రాజు,నాగరాజు నర్సింలు,ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్‌పై

## చర్యలు కోరుతూ తాసిల్దార్‌కు వినతి



రామాయంపేట మేజర్ న్యూస్ : బీడీ కార్మికులకు కేటాయించిన ప్లాట్లను, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ యాదవ సంఘం నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దారు రజనీ కుమారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా.. యాదవ సంఘం నాయకులు బసన్నపల్లి రాజు యాదవ్ మాట్లాడుతూ.. అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బీడీ కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించాలని వారు కోరారు. తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని యాదవ సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడేం మల్లయ్య, ఎర్రగొల్ల రమేష్, ఎర్రగొల్ల స్వామిలు ఉన్నారు.

# నిజాంపేటలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో రైతు గర్గుల రవితేజ వ్యవసాయ క్షేత్రంలో సోమవారం జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్, రామాయంపేట వ్యవసాయ ఉప సంచాలకులు రాజ్ నారాయణ,చేతుల మీదుగా ప్లాంటేషన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి గారు మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని IIOPR ఆయిల్ పామ్ పరిశోదన స్థానం,పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగింది. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు M/s. లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగినది. 9%ఇ%9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్దతి (ట్రయింగులర్ మెథడ్) లో మొక్కలు నాటుకోవడం వలన ఒక్క ఎకరానికి 57 మొక్కలు వస్తాయనిద ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై 11,001/- రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు ఎకరాకు సంవత్సరానికి రూ.4,200/- చొప్పున మొత్తంగా రూ.16,800/- రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును. ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాల పై రాయితీ సదుపాయం కల్పించబడును .

ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వచ్చును. ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 20,500/-. ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 2,05,000/- ఆదాయం వచ్చును. ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 1,50,000/- పొందవచ్చు.

రైతులు తమ ఆయిల్ పామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక ఛార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపనీ వారు రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి 15 %ఎ% లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

కంపనీ వారు గెలలను కొనుగోలు చేసిన తరువాత నియమనిబంధనల ప్రకారం 14 రోజులలోపు రైతు కాతాకు డబ్బు జమ చేయబడుతుంది.

వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని కోరడం జరిగినది. అంతేకాకుండా మొదటి నాలుగు సంవత్సరాలు పంట రాని దశలో అంతర పంటల ద్వారా కూడా ఆదాయం పొందవచ్చు. ఆయిల్ పామ్ పెట్టిన 5 సంవత్సరాల తర్వాత చాక్లెట్ తయారు చేసే పంట ఐన కోకో పంటను కానీ, నీడని తట్టుకొని పెరిగే పంటల సాగు చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చు.

మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1545 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, రమ్య,మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



తూప్రాన్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో కలిసి గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిపై చర్చించినట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు, రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, నాగులపల్లి కావేరి వెంకటరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం లోని అభివృద్ధిలో తూప్రాన్ మనోహరాబాద్ మండలాలు గత ప్రభుత్వంలో ఎనుకబడ్డాయి కాబట్టి గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని మంత్రులను కోరగా సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు.

# పెద్ద చెరువు కట్టు పైన వన మహోత్సవం

**: ముఖ్య అతిథిగా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**

తూప్రాన్: మేజర్ న్యూస్: తూప్రాన్ పట్టణ పెద్ద చెరువు కట్ట పైన మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో పురపాలక సంఘం మరియు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాల్లో వందరోజుల ప్రణాళికలో భాగంగా పెద్ద చెరువు కట్ట పైన మొక్కలను ఎస్సై శివానందం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సిఐ రంగా కృష్ణ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించా లన్నారు ప్రతి ఒక్కరూ చెట్లను పెట్టి



పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న చెట్లను నాటడం కాదు ఆ చెట్లును నీళ్లు పోసి పెంచే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన పేర్కొన్నారు, స్వచ్ఛమైన ఆక్సిజన్, ఆహ్లాద కరమైనటువంటి వాతావరణం, పచ్చల హారంగా ప్రాంతం రూపుదిద్దుకుంటుందని తెలియజేశారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా మంచి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ దుర్గయ్య , శానిటేషన్ మన్నే భాస్కర్ , మధు ,పోలీస్ శాఖ అధికారులు , మెప్మా ఆర్పీలో తదితరులు ఉన్నారు.

## బీడీ కార్మికుల ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్లపై మెదక్ కలెక్టర్కు ఫిర్యాదు

రామాయంపేట మేజర్ న్యూస్ : బీడీ కార్మికులకు కేటాయించిన ప్లాట్లను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్కు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ చిలుక గంగాధర్, ముదిరాజ్ సంఘం నాయకులు దేవుని రవి, అబ్రమైన గంగారాం, గుడాల లింగం, భూమ మల్లేశం లు మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు బీడీ కార్మికుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, వారికి కేటాయించిన ప్లాట్లను చట్టవిరుద్ధంగా తమ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల నిజమైన లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బీఈ అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, బీడీ కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని సంఘం



నాయకులు కలెక్టర్ను కోరారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో
## పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలోని ఎంజి హుక్రాన అతిమ్యాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజుల అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తాం అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీడీవో హౌసింగ్ ఏఈ పంచాయతీ సెక్రటరీ మండలం ముఖ్య నాయకులు హుక్రాన గ్రామం మరియు అతిమ్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామాల పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు విజయోత్సవ సభ వీడియో కాన్ఫరెన్స్

**వ్యవసాయ అధికారి గణేష్**



కొండాపూర్ మేజర్ న్యూస్ : రేపు అనగా24 /6/2025 మంగళవారం "సా"5–00గం లకు గౌరవనీయులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారూ సచివాలయం ఎదురుగా గల రాజీవ్గాంధీ విగ్రహ ఆవరణలో మంగళవారం సాయింత్రం రైతు భరోసా విజయోత్సవాల సభ నిర్వహిస్తున్నారు మరియు రైతులనుద్దేశించి ప్రసంగించ నున్నారు. ఈ కార్యక్రమని వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ఉన్న కొండాపూర్. మాందాపూర్. మన్నాన్పల్లి. రైతువేదికలలో ప్రత్యక్ష ప్రచారం చేయబడుతుంది కావున రైతులుమరియు, అధికారిక, అన్నదికారిక ప్రజా ప్రతినిధులు , అధికారులు, కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయగలరని వ్యవసాయ శాఖ అధికారి గణేష్ తెలిపారు.

## భారీ గజమాలతో టీపీసీసీ

**ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం**



సంగారెడ్డి మేజర్ న్యూస్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోపాజి అనంత కిషన్ గుప్తా కు సోమవారం ఘన సన్మానం జరిగింది. సంగారెడ్డి శివారులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, భారీ గజమాలలు ధరింపజేసి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సమాజం పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన తోపాజి అనంత కిషన్ గుప్తా మాట్లాడుతూ – "ఆర్యవైశ్యుల పూర్తి సహకారం, అమ్మవారి ఆశీస్సులతోనే రాజకీయంగా నాకు ఈ స్థానం లభించింది. నా బాధ్యతల్ని నిబద్ధతతో నిర్వర్తిస్తాను" అని తెలిపారు.

## మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం

**- కోహెడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.అభిలాష్**



కోహెడ మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూల్ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం కు కోహెడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. అభిలాష్ హాజరై విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు,గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన,సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజుల అరికట్టాలి

## ◆ మెదక్ డీఈవో కు వినతి పత్రం అందజేసిన బీజేవైఎం సతీష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రైవేట్ పాఠశాల యాజమాన్యలు దౌర్జన్యంగా తల్లిదండ్రుల దగ్గర దోసుకుంటున్న అక్రమ వాసులను అరికట్టాలని మెదక్ డీఈవో రాధా కిషన్ కు బీజేవైఎం సతీష్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది... బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో విద్య పేరుతో దోపిడీ జరుగుతున్నది వారి ఇష్టానుసారంగా ప్రస్తుత సంవత్సరానికి ఫీజులను పెంచేసి విధిలేని పరిస్థితుల్లో తల్లిదండ్రులు అప్పులు తెచ్చి కట్టే పరిస్థితికి తెస్తున్నారు. దీనికి తోడు వారు పుస్తకాలు, యూనిఫామ్ వాటితోపాటు వారికి సంబంధించినటువంటి బ్యాగులు మొదలవు ఇతర వస్తువులను ఎక్కువ ధరలకు అమ్మి వ్యాపారం చేస్తున్నారు.

దీనికి తోడు ప్రతి తరగతికి మించి ఎక్కువమందిని ఎన్రోల్ చేసుకుంటున్నారు. కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు అనగా క్రీడా ప్రాంగణం, అగ్నిమాపక నియంత్రణలు మరియు విద్యార్థులకు సంఖ్యకు సరిపడా టాయిలెట్స్ నిర్మించడం లేదు. శానిటేషన్ మరియు టాయిలెట్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది.

ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన సమయసారని పాటించకుండా వారి ఇష్టం వచ్చిన సమయాన్ని పాటిస్తూ విద్యార్థినీ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉదయం 8:40 నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పూర్తి సమయాన్ని విద్యార్థులు పాఠశాలలోనే గడుపుతున్నారు. ఆ సమయంలో ఎలాంటి ఆటలను కూడా వారు ఆడిపించడం లేదు దీనితో వారు శారీరకంగా మరియు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు.

కావున మెదక్ జిల్లాలో ఉన్న తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రభుత్వ పాఠశాల సమయసారని ప్రైవేటు పాఠశాలలు కూడా పాటించే విధంగా తగిన ఉత్తర్వులు ఇస్తారని మరియు పైన పేర్కొన్న విధంగా ఇష్టానుసారం వసూలు చేస్తున్నటువంటి ఫీజుల విషయంలో తగు చర్య తీసుకుంటారని మరియు పిల్లల పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాం, బ్యాగులపై వ్యాపారం చేస్తున్న వారిపై కఠినంగా చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాము ఈ కార్యక్రమం లో సాయి కిరణ్ గారు, ఆంజనేయులు గారు, చిరంజీవి గారు bjym నాయకులు పాల్గొన్నారు..

# మార్కెట్లో జోరుగా నకిలీ మీసేవ సర్టిఫికెట్లు

## – ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బొల్లారం వాసులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలో నకిలీ మీసేవ సర్టిఫికెట్లతో అమాయకులను మోసం చేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.మున్సిపల్ లోని వలస రాష్ట్రాల ప్రజలను టార్గెట్ చేసి ఆన్లైన్ సెంటర్ల నిర్వాహకులు పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడుతున్నారని వాపోయారు.మీసేవ నుంచి సర్టిఫికెట్లను ఇస్తున్నట్లుగా అక్రమాలకు పాల్పడుతున్నారు. దరఖాస్తు చేసుకున్న అమాయకుల వద్ద డబ్బులు దండుకుంటూ నకిలీ సర్టిఫికెట్లను జారీ చేస్తున్నారు.దరఖాస్తు చేసుకున్న రసీదు పై జూన్ నెలకు సంబంధించిన తేదీ ఉంటే జారీ చేసిన సర్టిఫికెట్ పై జూలై నెల కు సంబంధించిన తేదీ ఉండడంతో నకిలీ బాగోతం బట్టబయలు అయింది. రెవెన్యూ అధికారులు ఆన్లైన్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కలెక్టర్ ప్రావీణ్య ను కలిసిన

# జిల్లా పీఆర్టీయు అధ్యక్షులు మాణయ్య



జిల్లా కలెక్టర్ కు మొక్కను అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు మాణయ్య

అందోల్ మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ శ్రీమతి పి.ప్రావీణ్యను జిల్లా పీఆర్ టీ యూ అధ్యక్షులు ఏ. మాణయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభులు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను, డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

పీ ఆర్ టీ యూ సంఘ విశిష్టతను గౌరవ జిల్లా కలెక్టర్ కు వివరించడంతో పాటు జిల్లాలో విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులుగా సంఘ పక్షాన శాయశక్తులా కృషి చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.దేవిసింగ్, కె.సురేందర్, కిఫాయత్ అలీ, జి. హన్మయ్య, జి.రాంరెడ్డి, అరవింద్, యాదగిరి రెడ్డి, బి.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సత్యనారాయణ, సంగారెడ్డి, కంది, కొండాపూర్, మునిపల్లి, చౌటకూర్, నారాయణఖేడ్, మండల శాఖల ప్రధాన బాధ్యులు మోహన్, కె.రాజు,యం శ్రీనివాస్, కె. ఆర్. జగదీష్ బాబు, కె. శివరాం రాథోడ్,వి. జగన్మోహన్, సి. హెచ్.మోహన్ రెడ్డి, పి.దామోదర్, యం.సురేందర్, కొండాపూర్ మండల బాధ్యులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# రోడ్డు మరియు ప్రభుత్వ స్థలం ఆక్రమించి నిర్మాణలు చేస్తున్నా వారి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు



మేజర్ న్యూస్. సంగారెడ్డి కలెక్టర్ట్రేట్ : సంగారెడ్డి పట్టణం లో ని సర్వే నెంబర్ లోని 210 లో ఉన్న లే అవుట్ మాస్టర్ ప్లాన్ రోడ్డు మరియు సర్వే నెంబర్ 374 లోని ప్రభుత్వ స్థలం పై తప్పుడు పత్రాలతో ఇండ్లు లేకున్నా ఉన్నట్లు ఇంటి నెంబర్లు పొంది 59 జి ఓ కింద అక్రమంగా క్రమం బద్దికరణ చేసుకొని దాదాపు 900 వందల గజల్లో 4 గురు వ్యక్తులు రోడ్డు మరియు ప్రభుత్వ స్థలాన్ని నిర్మాణం చేస్తున్నారని. గతం లో మున్సిపల్ రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవడం లేదని వెంటనే లే అవుట్ లోని రోడ్డు మరియు ప్రభుత్వ స్థలము సర్వే చేసి తప్పుడు పత్రాలతో పొందిన ఇంటి నెంబర్లు, క్రమ బద్దికరణ పత్రాలు రద్దు చేసి తప్పుడు పత్రాలకు ఇంటి నెంబర్ లు క్రమబాద్దికరణ చేసుకున్న వారి పై మరియు చేసిన అధికారుల పై,చట్ట ప్రకారం చర్య లు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సంగారెడ్డి పట్టణానికి చెందిన ఎం శ్రీధర్ చెందిన ఎం డి. వాజీద్, జాయ్ వర్గీస్ తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ డిజిటల్ కార్డు ప్రక్రియ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ లో భాగంగా మండల కేంద్రమైన రాయికోడ్ రైతు వేదికలో రైతు యొక్క పూర్తి వివరాలతో ఆధార్ తరహా డిజిటల్ కార్డు రిజిస్ట్రేషన్ చేయబడుతుందని దీని ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన పీఎం కిసాన్, ఫసల్ భీమా యోజన మరియు సాయిల్ హెల్త్ కార్డుల జారీకి లబ్ధి చేకూరుతుందని, కావున ప్రతి ఒక్క రైతు తప్పకుండా ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, ఫోన్ ను తీసుకువచ్చి సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులు (ఎఈఓ)లను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోగలరని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల ఏడీఏ సత్యనారాయణ, ఏఓ సారిక సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు.

# కారు బైక్ ఢీ కొనడంతో వ్యక్తి మృతి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామ శివారులో పాపన్నపేట్ మండలం రామతీర్థం గ్రామంగ్రామానికి చెందిన కన్నెబోయిన గంగారం తండ్రి పోచయ్య వయసు 33 సంవత్సరాలు ముదిరాజ్ వృత్తి వ్యవసాయం వ్యక్తి తన మోటార్ సైకిల్ నెంబర్ Ap 12 N 1745 ఏడుపాయల నుండి మెదక్ వెళుచుండగా మార్గమధ్యలో గల తెలంగాణ క్రీడ ప్రాంగణము ముందుగాల ఎన్ హెచ్ 765 డి రోడ్డుపైన మెదక్ వైపు నుండి వస్తున్న బెలనే వైట్ కలర్ గల కారు నెంబర్ TS 07 Fk 8424 గల కారు డ్రైవర్ అతివేగం అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మోటార్ సైకిల్ కు ముందు నుండి ఢీకొనడంతో బలమైన గాయాలు తగలడంతో మృతుడు అక్కడికక్కడే మరణించడంతో కారు డ్రైవర్ కారును వదిలిపెట్టి పారిపోయినాడు అని కన్నెబోయిన నాగమణి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మాదకద్రవ్యాలను కలిసికట్టుగా నిర్మూలిద్దాం

## - బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి

## - గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐ ఎం. రవీందర్ రెడ్డి విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలన పట్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మాదకద్రవ్యాల నిర్మూలనకు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మాదక ద్రావ్యాలు గుర్తించి తొలగించాలన్నారు. ఆరోగ్యకరమైన రాష్ట్రాన్ని తయారు చేయడంలో విద్యార్థులు యువత సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీదేవి, ఎస్ఐలు దశరథ్, కృష్ణారెడ్డి, సిబ్బంది ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.